నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

ఆదివారం 3 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 3, 2023

JANAGAON

పేజీలు : 8
PAGES



కౌంటింగ్ కేంద్రం వద్ద సూచనలు ఇస్తున్న పోలీసు అధికారులు


కౌంటింగ్ సెంటర్‌లో ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన టేబుళ్లు

**తేలనున్న అభ్యర్థుల భవితవ్యం**

# నేడే కౌంటింగ్..

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనుంది. గత నెల 30న జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. ఓటర్లు ఇచ్చిన తీర్పు ఈవీఎంలలో నమోదైంది. ఈ నేపథ్యంలో ఈవీఎంలను జిల్లా కేంద్రం సమీపంలోని పెంబర్తి వీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపర్చారు. ఆదివారం ఉదయం 8 గంటలకు తొలుత పోస్టల్ బ్యాలెట్లను లెక్కించనున్నారు. 8.30 గంటలకు ఈవీఎంలను ఆయా పార్టీల కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో ఎన్నికల అధికారులు ఓపెన్ చేసి ఓట్ల లెక్కింపు చేపడుతారు. ఒక్కో నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కోసం 14 టేబుళ్ల చొప్పున వేర్వేరు హాళ్లలో ఏర్పాటు చేశారు. జనగామ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 277 పోలింగ్ కేంద్రాలుండగా, మొత్తం 20 రౌండ్లలో ఓట్లు లెక్కించనున్నారు. పాలకుర్తి సెగ్మెంట్‌లో 294 పోలింగ్ కేంద్రాలకుగాను 21 రౌండ్లు, స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకుగాను 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు కొనసాగనుంది. కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, డీసీపీ సీతారాం పరిశీలించి ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు.

-జనగామ, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ)



ఓట్ల లెక్కింపు జరిగే పెంబర్తిలోని వీబీఐటీ కళాశాల వద్ద పోలీసు బందోబస్తు

- పెంబర్తి వీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు
- ఉదయం 8 నుంచి పోస్టల్ బ్యాలెట్లు
- 8.30 గంటలకు ఈవీఎంలలోని ఓట్ల కౌంటింగ్ షురూ
- వేర్వేరు హాళ్లలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల ఈవీఎంలు
- ఒక్కో నియోజకవర్గానికి 14 టేబుళ్లు..
- ప్రతి 500 పోస్టల్ బ్యాలెట్లకు ప్రత్యేక టేబుల్
- పర్యవేక్షణకు 18 టీమ్‌లు ఏర్పాటు.. గంటలో తొలి ఫలితం వెల్లడి
- కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత

2లో



విజయోత్సవ ర్యాలీలకు

## అనుమతి లేదు

- ఎన్నికల నిబంధనలు అందరూ పాటించాలి
- పోలీసులకు అన్ని పార్టీలు సహకరించాలి
- కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లొద్దు..
- వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా

8లో

## ఘనంగా దివ్య విమాన రథోత్సవం

- పురవీధుల్లో ఉత్సవాల విగ్రహాలతో ఊరేగింపు
- సీతారాములను దర్శించుకున్న భక్తజనం
- జీడికల్‌లో వైభవంగా రాములోరి బ్రహ్మోత్సవాలు

3


జీడికల్ ఆలయంలో రథం వద్ద అర్చకుల పూజలు